క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

కందనూలు: నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో ఆదివారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు ఏఈ మాన్యానాయక్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. నాగర్‌కర్నూల్ పట్టణంతో పాటు శ్రీపురం, ఉయ్యాలవాడ, నల్లవెల్లి, ఎండబెట్ల, బాగ్యనగర్ కాలనీ, లక్ష్మాపూర్ తదితర గ్రామాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని పేర్కొన్నారు.

చారకొండలో..

చారకొండ: మండల కేంద్రంలో రోడ్డు మరమ్మతు కారణంగా ఆదివారం ఉదయం 10:00 నుంచి మధ్యాహ్నం 2:00 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఏఈ జానకిరాంనాయక్ శనివారం ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

వాటర్ బాటిల్స్ పంపిణీ

కల్వకుర్తి రూరల్: పట్టణంలోని గాంధీనగర్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు వాటర్ బాటిల్స్ శనివారం పంపిణీ చేశారు. జల దినోత్సవం సందర్భంగా వాసవీ, వనిత క్లబ్ ఆధ్వర్యంలో అందించారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు రాఘవేందర్, ఉపాధ్యక్షుడు శ్రీధర్, డిస్ట్రిక్ ఇన్‌చార్జ్ గుగ్గిల శంకర్, కార్యదర్శి కోటేశ్వర్, కోశాధికారి రవి వనిత క్లబ్ అధ్యక్షురాలు ధనలక్ష్మి, కార్యదర్శి స్రవంతి, విజయ హెచ్‌ఎం సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కోలుకోవాలని మృత్యుంజయ హోమం



మన్ననూర్: అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ త్వరగా కోలుకోవాలని కోరుతూ శనివారం మద్దిమడుగు ఆంజనేయస్వామి ఆలయంలో మృత్యుంజయ హోమం, లింగమయ్య స్వామి, రేణుక ఎల్లమ్మ ఆలయాల్లో కాంగ్రెస్ నాయకులు ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో మద్దిమడుగు ఆలయ కమిటీ చైర్మన్ రాములు, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు చత్రునాయక్, మల్లికార్జున్, ప్రణీత, మాజీ కోఆప్షన్ సభ్యుడు ఎంఏ రహీం, సీనియర్ నాయకులు బుచ్చయ్య, వెంకటరమణ, పవన్, రాజారాం, సత్యనారాయణ, లింగం, ఇస్మాయిల్, మేరాజ్, కృష్ణయ్య, హరినాయక్ పాల్గొన్నారు.

విద్యార్థినులకు కంటి పరీక్షలు

మన్ననూర్: పదర మండలంలోని కేజీబీవీ పాఠశాల విద్యార్థినులకు కేంద్ర ప్రభుత్వ పథకంలో భాగంగా శనివారం ఆర్‌బీఎస్‌కే మొబైల్ హెల్త్ వారి ఆధ్వర్యంలో కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. కంటి పరీక్షలతో పాటూ హిమోగ్లోబిన్ తదితర ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. 17 మందికి కంటి సమస్యలు ఉన్నట్లు గుర్తించి మందులు, అద్దాలు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఉమాదేవి, డాక్టర్ మహేశ్వర్, డాక్టర్ మంగ, ఫార్మసిస్టు రాజు, ఏఎన్‌ఎం రేణమ్మ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ

మన్ననూర్: అమ్రాబాద్ మండలంలో తుర్కపల్లి గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేయడంతో శనివారం పేదల కోసం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల కోసం అధికారులు భూమి పూజ చేశారు. మండల ప్రత్యేక అధికారిణి డాక్టర్ రజిత ముగ్గు పోసి పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖ అధికారి, ఎంపీడీఓ జగదీశ్వర్, డీఈ ఆనంద్‌రెడ్డి, ఏపీఓ రఘు, గ్రామ కార్యదర్శి విష్ణుమూర్తి, మాజీ సర్పంచ్ కాశమ్మ, నాయకులు విజయ్, మల్లయ్య, వెంకటేష్, రామకృష్ణ, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

నర్సరీని పరిశీలించిన ఎంపీడీఓ

తెలకపల్లి: మండలంలోని రాకొండలో శనివారం ఎంపీడీఓ శ్రీనివాసులు నర్సరీని పరిశీలించారు. ఆయన వెంట ఏపీఓ మల్లేష్, పంచాయితీ కార్యదర్శి అనిత, టెక్నికల్ అసిస్టెంట్ టిఎ రామస్వామి తదిరతులు పాల్గొన్నారు.

కేవీపీఎస్ నాయకుల నిరసన

తాడూరు: ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులపై ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ శనివారం మండలంలోని ఎంగంపల్లి గేట్ ఎదుట కేవీపీఎస్ నాయకులు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు కాశన్న మాట్లాడుతూ అంబేడ్కర్ అభయహస్తానికి ఏటా రూ.750 కోట్లను కేటాయించాలని కోరారు. ప్రతి దళిత కుటుంబానికి రూ.12 లక్షలు ఇస్తామన్న వాగ్దానాన్ని నెరవేర్చాలన్నారు. దళితుల ఆవాసాలు, విద్యా వైద్యం, రహదారులు, తాగునీరు తదితర వాటిపై దృష్టి సారించాలన్నారు. కార్యక్రమంలో కేవీపీఎస్ నాయకులు శ్రీకాంత్, పరశురామ్, చిన్నయ్య, రామచంద్రయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు.



అస్తవ్యస్తంగా రహదారులు

- ఏళ్ల తరబడిగా మరమ్మతుకు నోచుకోక అవస్థలు
- పట్టించుకోని పాలకులు, అధికారులు



తాడూరు- ఉప్పునుంతల బీటీ రోడ్డు ఇలా..



జప్తీసదగోడు- మొల్గర వెళ్లే రహదారి పక్కన ఏర్పడిన గుంతలు

ఉప్పునుంతల: మండలంలో రోడ్ల పరిస్థితి దారుణంగా ఉంది. బీటీ రోడ్ల నిర్వహణలేక పూర్తిగా దెబ్బతిన్నాయి. గ్రామాలను కలుపుతూ ఉన్న అంతర్గత రోడ్లు మరింతగా అధ్వాన్నస్థితికి చేరుకున్నాయి.

మట్టి రోడ్లు సైతం..

మండలంలో గ్రామాలకు అనుసంధానంగా ఉన్న రోడ్లు మరింతగా అధ్వానంగా తయారయ్యాయి. ఉప్పునుంతల నుంచి కొత్త రాంనగర్ రోడ్డు, ఉప్పునుంతల నుంచి పెద్దాపూర్, మొల్గర- ఉప్పునుంతల రోడ్ల వెంట కంపచెట్లు కమ్ముకున్నాయి. మర్రిపల్లి నుంచి గట్టుతుమ్మెన్ స్టేజీ వరకు రెండున్నర కిలోమీటర్ల దూరం ఉన్న రోడ్డుపై కంకర లేసి వాహనాలు వెళ్లలేని పరిస్థితి ఏర్పడింది. అదేవిధంగా మర్రిపల్లి నుంచి లక్ష్మాపూర్ వరకు ఉన్న రోడ్డు వెంట కంకర లేసి వాహనాలు వెళ్లడానికి ఇబ్బందిగా మారింది. దాసరల్లిపల్లి నుంచి పెద్దాపూర్ వరకు, సదగోడు నుంచి తిర్మలాపూర్ వరకు, కొరటికల్ నుంచి చాకలిగుడిసెల వరకు మట్టి రోడ్లు పూర్తిగా దెబ్బతిన్నాయి, అదేవిధంగా కొరటికల్ పీడబ్ల్యూడీ రోడ్డు నుంచి వెల్టూరు వరకు ఉన్న లింక్‌రోడ్డు పరిస్థితి మరింత ఇబ్బందిగా ఉంది. కాంసానిపల్లి తండా నుంచి రంగంపేట మీదుగా ఉన్న మెటల్ రోడ్డుపై వేసిన కంకర లేసింది. కంకర రాళ్లతో రోడ్డుపై ద్విచక్ర వాహనాలు వెళ్లడానికి కష్టంగా ఉంది.

తూతూ మంత్రంగా బీటీ రోడ్లకు మరమ్మతు

మండలంలోని బీటీ రోడ్ల వెంట తూతూ మంత్రంగా నిర్వహణ పనులు చేస్తున్నారు. ఉప్పునుంతల నుంచి మర్రిపల్లి వరకు గతేడాది ఎన్నికల ముందు హడావిడిగా బీటీ రోడ్డును రెన్యూవల్ చేసిన కాంట్రాక్టర్ రోడ్డు అంచుల వెంబడి మట్టి సరిగా వేయకుండ వదిలేశాడు. ఎదురెదురు వాహనాలు వచ్చినప్పుడు రోడ్డు పక్కకు వెళ్తే అదుపు తప్పే పరిస్థితి ఉంది. తాడూరు నుంచి ఉప్పునుంతల వరకు బీటీ రోడ్డు పూర్తిగా దెబ్బతిని వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డుకు ఇరువైపులా కంపచెట్లు కమ్ముకొని ఎదురుగా వచ్చే వాహనాలు దగ్గరకు వచ్చేంతవరకు కన్పించకపోవడంతో వాహనదారులు ఆందోళన చెందుతున్నారు. తాడూరు సమీపంలో రోడ్డు పూర్తిగా ఇబ్బందిగా ఉంది. ఈర ట్యానిపల్లి నుంచి పెనిమిళ్ల వరకు, పెనిమిళ్ల నుంచి సీబీతండా వరకు ఉన్న బీటీ రోడ్లు కొన్నేళ్ల క్రితం వేసి తిరిగి పట్టించుకోకపోవడంతో గోతులుపడ్డాయి. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధతో మట్టి రోడ్లు, మెటల్ రోడ్లను అభివృద్ధి చేయడంతోపాటు బీటీ రోడ్ల నిర్వాహణపై శ్రద్ధ తీసుకొని ఇబ్బందులు లేకుండ సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

ప్రతిపాదనలు పంపించాం

మండలంలో ఉన్న పీఆర్ పరిధిలోని బీటీ రోడ్ల రెన్యూవల్ కోసం, మట్టి రోడ్ల అభివృద్ధి కోసం ప్రతిపాదనలు పంపించాం. ఉప్పునుంతల నుంచి పల్కపల్లి వరకు బీటీ రోడ్డుగా అభివృద్ధి కోసం మాత్రం సీఆర్ఆర్ నిధులు రూ. 4.50 కోట్లు మంజూరీకాగా నాలుగు నెలల కిందట పంచాయతీరాజ్‌శాఖ మంత్రి సీతక్క పనులకు శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. త్వరలోనే పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటాం.

– చంద్రకళ, పీఆర్ డీఈఈ, అచ్చంపేట

పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసిన డీఈఓ



తనిఖీని పరిశీలిస్తున్న డీఈఓ రమేష్‌కుమార్

తెలకపల్లి: మండల కేంద్రంలో బాలికల గురుకుల పాఠశాల, కేకేరెడ్డి పాఠశాలలో 10వ తరగతి పరీక్ష కేంద్రాలను శనివారం డీఈఓ రమేష్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్ష కేంద్రాలలో ప్రశ్నపత్రాలను ఓపెన్ ప్రక్రియను డీఈఓ పరిశీలించారు. పరీక్ష కేంద్రంలోకి వెళ్లే విద్యార్థులను తప్పనిసరిగా తనిఖీ చేయాలని సిబ్బందికి సూచించారు. విధుల్లో అలసత్వం ప్రదర్శిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. మండలంలోని రాకొండ ప్రాథమికోన్నత పాఠశాల, కస్తూర్బా బాలికల పాఠశాలను డీఈఓ సందర్శించారు. ఆయా పాఠశాలల్లో విద్యార్థుల, ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్లను, ఇతర రికార్డులను పరిశీలించారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి విద్యార్థులకు నాణ్యమైన, పరిశుభ్రమైన వాతవరణంలో భోజనాన్ని అందించాలన్నారు. తరగతి గదిలో స్వయంగా పాఠాలు భోధించారు. విద్యార్థులకు ప్రశ్నలు వేసి జవాబులు రాబట్టారు. ఎంఈఓ శ్రీనివాస రెడ్డి పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

లింగాల: మండలంలోని వివిధ ప్రాంతాలలో అక్రమంగా ఇసుకను తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను, జేసీబీని స్వాధీన పర్చుకొని నలుగురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ నాగరాజు శనివారం తెలిపారు. మండలంలోని పద్మన్నపల్లికి చెందిన శంకర్‌నాయక్ మండలంలోని అవుసలికుంట శివారులో అక్రమంగా ఇసుకను ఫిల్టరు చేస్తుండగా సమాచారం మేరకు సంఘటన స్థలానికి వెళ్లగా ఆ ప్రాంతంలో రెండు ట్రాక్టర్లు, జేసీబీ స్వాధీనం చేసుకున్నట్లు ఎస్‌ఐ పేర్కొన్నారు. శంకర్‌నాయక్, ప్రభాకర్, రాములు, మధు లపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

దాడిచేసిన వ్యక్తిపై కేసు నమోదు

బల్మూర్: ఇందిరమ్మ ఇంటి జాబితాలో పేరు లేదనే ఆక్రోశంతో గ్రామ కార్యదర్శిపై దాడికి పాల్పడిన వ్యక్తిపై పోలీసులు శనివారం కేసు నమోదు చేశారు. మండలంలోని జిన్‌కుంట గ్రామానికి చెందిన కోళ్ల సత్యనారాయణ కార్యదర్శి నిరంజన్‌పై దాడికి పాల్పడ్డాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ రమాదేవి తెలిపారు.

బాలిక మృతిపై ..

లింగాల: మండలంలోని కొత్తచెర్వుతండా సమీపంలో ప్రమాదవశాత్తు బావిలో పడి కాట్రాజు సలేశ్వరమ్మ(14) మృతి చెందిన ఘటనపై శనివారం కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ నాగరాజు తెలిపారు.ఈ నెల 21న బాలిక బట్టలు ఉతకడానికి బావి దగ్గరకు వెళ్లగా ప్రమాదవశాత్తు నీటిలో మునిగి మృతి చెందినట్లు ఎస్‌ఐ తెలిపారు. మృతురాలి అమ్మమ్మ తిర్పుడు ఈదమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తునట్లు ఎస్‌ఐ తెలిపారు.

గొర్రెలు, పొట్టేళ్ల చోరీపై..

నాగర్‌కర్నూల్ క్రైం: గొర్రెలు, పొట్టేళ్ల చోరీపై కేసు నమోదైట్లు ఎస్‌ఐ గోవర్ధన్ శనివారం తెలిపారు. మండలంలోని మంతటి గ్రామ శివారులో గొర్రెల మంద నుంచి ఈ నెల 19న అదే గ్రామానికి చెందిన చిక్కొండ్ర మల్లయ్యకు చెందిన 10 గొర్రెలను, 4 పొటేళ్లను గుర్తుతెలియని వ్యక్తులు చోరీ చేశారు. బాధితుడు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసుకుని దర్యాప్తుచేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

షార్ట్ సర్క్యూట్‌తో గుడిసె దగ్ధం

కొల్లాపూర్ రూరల్: మండలంలోని చింతలపల్లిలో శనివారం షార్ట్ సర్క్యూట్‌తో గుడిసె దగ్ధం అయిన ఘటన చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన నల్లపోతుల అంజి కొన్నేళ్ల నుంచి గుడిసెలో ఉంటున్నాడు. ఇటీవల ఇంటి నిర్మాణం కోసం వస్తువులు కొనుగోలు చేసి గుడిసెలో భద్రపర్చాడు. ప్రమాదవశాత్తు షార్ట్‌సర్క్యూట్‌తో గుడిసెలో మంటలు చెలరేగి దగ్ధమైంది. వస్తువులు, సామగ్రి పూర్తిగా దగ్ధమయ్యాయి. మొత్తం రూ.5లక్షల వరకు నష్టం వాటిల్లింది. విషయం తెలుసుకున్నా కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ యువ నాయకులు జూపల్లి అరుణ్ ఘటన స్థలానికి చేరుకొని బాధితుడిని పరామర్శించి అన్ని విధాలా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు బిచ్చరావు ఉన్నారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి

నాగర్‌కర్నూల్‌రూరల్: సమస్యలను పరిష్కరించాలని కోరుతూ శనివారం వీఓఏల సంఘం ఆధ్వర్యంలో జిల్లా పీడీ కార్యాలయంలో ఐకేపీవీఓఏలు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఐకేపి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రాజ్‌కుమార్ మాట్లాడుతూ వీఓఏలకు ఇవ్వాల్సిన పెండింగ్ వేతానాలు, ఇంటెన్సివ్‌లు ఇవ్వాలన్నారు. ఈ నెల 25న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కోశాధికారి సుమలత, సభ్యులు మల్లేష్, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

అపరిచిత వ్యక్తులతో అప్రమత్తంగా ఉండాలి



కందనూలు: అపరిచిత వ్యక్తులతో అప్రమత్తంగా ఉండాలని నాగర్‌కర్నూల్ షీ టీం ఇన్‌చార్జ్ విజయలక్ష్మి అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాలలో శనివారం షీ టీం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ వ్యక్తిగత సమాచారం ఎవరికి చెప్పొద్దన్నారు. అమ్మాయిలు కొత్తవారితో జాగ్రత్తగా ఉండాలన్నారు. భరోసా కో–ఆర్డినేటర్ శ్రీలత, కళాశాల ప్రిన్సిపాల్ అంజయ్య, షీ టీం అధికారి వెంకటయ్య, వైస్ ప్రిన్సిపాల్ వనిత, ఉమెన్ ఎంపవర్‌మెంట్ అధికారిణి ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.

ఆర్మీ జవాన్ విగ్రహ ధ్వంసం హేయనీయం

చారకొండ: మండలంలోని బోడబండ తండాకు చెందిన అమరుడైన ఆర్మీజవాన్ మహిపాల్ నాయక్ విగ్రహాన్ని ధ్వంసం హేయనీయమని ధర్మ సమాజ్ పార్టీ మండల అధ్యక్షుడు చంద్రశేఖర్ మహరాజ్ అన్నారు. శనివారం ఆయన బోడబండ తండాను సందర్శించారు. ఆర్మీ జవాన్ విగ్రహాన్ని పరిశీలించి కుటుంబ సభ్యులతో మాట్లాడారు. దుండగులను గుర్తించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం ఎస్‌ఐ శంషోద్దిన్‌కు ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ నాయకులు మల్లేష్, మహేష్, విజయ్, తదితరులు ఉన్నారు.

వడదెబ్బపై అవగాహన

బిజినేపల్లి: ఉపాధి హామీ పథకం కింద పని చేసే కూలీలకు వడదెబ్బపై పాలెం పీహెచ్‌సీ హెల్త్ అసిస్టెంట్ గోవర్ధన్ అవగాహన కల్పించారు. శనివారం పాలెంలో పని చేస్తున్న కూలీలను ఆయన కలిశారు. ఈ సందర్భంగా ఆయన వారితో మాట్లాడుతూ వేసవిలో కూలీకి వచ్చేవారు రాగి అంబలి, నీళ్ల వెంట పెట్టుకోవాలని కోరారు. ఏఎన్‌ఎం గజవర్ధనమ్మ, కూలీల సిబ్బంది, కూలీలు పాల్గొన్నారు.



బాధ్యతగా విధులు నిర్వర్తించాలి



వెల్దండ: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శనివారం జిల్లా వైద్య అధికారిణి స్వరాజ్యలక్ష్మి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించారు. అనంతరం డీఎంహెచ్ఓ మాట్లాడుతూ బాధ్యతగా విధులను నిర్వర్తించాలని సిబ్బందికి సూచించారు. నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆరోగ్య కేంద్రంలో రోగుల వివరాలు, కాన్పుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. స్టాఫ్‌నర్సుల కొరత ఉందని సిబ్బంది వివరించారు. కార్యక్రమంలో డాక్టర్ సింధు, సిబ్బంది ఉన్నారు.

నిత్యాన్నదానానికి రూ. 25వేల విరాళం



అచ్చంపేట రూరల్: శ్రీశైల ఉత్తర ముఖద్వారమైన ఉమామహేశ్వర క్షేత్రంలో నిర్వహిస్తున్న నిత్యాన్నదానానికి శనివారం నల్లగొండ జిల్లా దేవరకొండకు చెందిన లక్ష్మి, బీమానాయక్ కుటుంబ సభ్యులు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నిత్యాన్నదానానికి రూ. 25వేలు అందించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ బీరం మాధవరెడ్డి, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

దేవాలయ భూములపై సర్వే

లింగాల: మండలంలోని కోమటికుంట ఆంజనేయస్వామి దేవాలయం ఆక్రమణకు గురైన భూములపై కలెక్టర్ ఆదేశాల మేరకు శనివారం పోలీసుల సమక్షంలో రెవెన్యూ అధికారులు సర్వే నిర్వహించి హద్దులను ఏర్పాటు చేశారు. ఆర్ఐ అనిల్, మండల సర్వేయర్ రాంబాబు క్షేత్రస్థాయిలో సర్వే చేశారు. కాగా ఆక్రమణదారులు సర్వే పనులు అడ్డుకోవడంతో కొంత సేపు వాగ్వివాదం చోటుచేసుకుంది. అయినప్పటికి అధికారులు సర్వే జరిపి హద్దులను ఏర్పాటు చేశారు.

సారా తయారీ కేంద్రాలపై దాడులు

లింగాల: మండలంలోని లింగాల, క్యాంపు రాయవరంలలో శనివారం సారా తయారీ కేంద్రాలపై ఎక్సైజ్ శాఖ అధికారులు ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఎక్సైజ్ ఎస్‌ఐ జనార్ధన్ మాట్లాడుతూ క్యాన్లలో నిల్వ ఉంచిన 15 లీటర్ల సారాను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. లింగాలకు చెందిన వడ్యా చిన్యా, క్యాంపు రాయవరానికి చెందిన ఎండీ జైనొద్దీన్‌లపై కేసు నమోదు చేసినట్లు వివరించారు. నాగర్‌కర్నూల్ ఎక్సైజ్ స్టేషన్ అధికారి నవీన్, సిబ్బంది పాల్గొన్నారు.



ప్రతి నీటిబొట్టును ఒడిసి పట్టుకుందాం



తాడూరులో విద్యార్థులకు బాటిళ్లను అందజేసిన క్లాస్‌మేట్ క్లబ్ సభ్యులు

తాడూరు: ప్రతిఒక్కరూ బాధ్యతగా ప్రతి నీటిబొట్టును ఒడిసి పట్టుకోవాలని క్లాస్‌మేట్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షుడు వాస రాఘవేందర్ అన్నారు. శనివారం క్లాస్‌మేట్ క్లబ్ ఆధ్వర్యంలో ఐతోలు పాఠశాలలో ప్రపంచ జల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నీటిని ఎలా పొదుపు చేయాలో అవగాహన కల్పించారు. ప్రతి ఇంటిలో ఒక ఇంకుడు గుంత నిర్మించుకోవాలన్నారు. అనంతరం విద్యార్థులచే జల ప్రతిజ్ఞ చేయించారు. విద్యార్థులకు చిత్రలేఖనం ప్రదర్శన పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కొత్త ప్రవీణ్, కొత్త సంధ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ జల దినోత్సవం

బిజినేపల్లి: మండలంలోని నందివడ్డెమాన్ గ్రామం ప్రభుత్వ పాఠశాలలో శనివారం ఎస్ఐఆర్‌డీ సంస్థ ఆధ్వర్యంలో ప్రపంచ నీటి దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా భూగర్భజలశాఖ అధికారులు లింగస్వామి, పరమేష్ మాట్లాడుతూ రైతులు వర్షాకాలంలో నీటిని పాంపాండ్ ద్వారా నిల్వ చేసుకోవాలని, యాసంగిలో ఆరుతడి పంటలనే సాగు చేయాలన్నారు. కార్యక్రమంలో ఏఓ నీతి, పాఠశాల హెచ్‌ఎం హనుమంత్‌రెడ్డి, ఎస్ఐఆర్‌డీ సంస్థ కార్యదర్శి కుర్మయ్య, అరుణ, ఏఈఓ మధు, రైతులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

అక్రమ అరెస్టులతో ప్రజా ఉద్యమాలను ఆపలేరు

నాగర్‌కర్నూల్‌రూరల్: అక్రమ అరెస్టులతో ప్రజా ఉద్యమాలను ఆపలేరని పబ్లిక్ ప్రైవేట్ రోడ్డు ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి పొదిల్ల రామయ్య ఆరోపించారు. శనివారం పట్టణంలోని శ్రీపురం రోడ్డులో రవాణ రంగా కార్మికులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలన్నారు. చలో హైదరాబాద్ కార్యక్రమానికి తరలివెళ్లకుండా ముందస్తు అరెస్ట్ చేయడం అప్రజాస్వామ్యమన్నారు. కార్యక్రమంలో రవాణ రంగ కార్మికులు మల్లేష్, శేఖర్, రామకృష్ణ, నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

మూగజీవాల సంరక్షణ అందరి బాధ్యత



నాగర్‌కర్నూల్‌రూరల్: మూగజీవాల సంరక్షణ అందరి బాధ్యత అని జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ బి జ్ఞానశేఖర్ పేర్కొన్నారు. శనవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 31 వరకు జంతు సంరక్షణ పక్షోత్సవాలు నిర్వహిస్తునట్లు తెలిపారు. పెంపుడు కుక్కలు, ఆవులు, గెదేలు, మేకలు, గొర్రెలు, కోళ్ళను, సంరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ పాఠశాల ఉపాధ్యాయులు అరుణ, జహిముద్దీన్ తదిరతరులు పాల్గొన్నారు.

న్యాయ సలహాకేంద్రాన్ని పరిశీలించిన జడ్జి

కొల్లాపూర్: పట్టణంలోని విశ్వశాంతి వృద్ధాశ్రమంలో న్యాయ సలహా కేంద్రాన్ని జూనియర్ సివిల్ జడ్జి కోర్టు మెజిస్ట్రేట్ జ్యోత్స్న గుంటి శనివారం పరిశీలించారు. వృద్ధుల సంక్షేమానికి సంబంధించిన చట్టాలు, వారికి అందించే న్యాయ సేవల గూర్చి వివరించారు. అనంతరం ఆశ్రమంలో జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. నిర్వాహకులు కృష్ణమోహన్, లోక్ అదాలత్ ఇన్‌చార్జ్ భోగ హరికృష్ణ, న్యాయవాదులు కర్నె శ్రీహరి, భాస్కర్‌రెడ్డి, నిరంజన్, మనోహర్, రాజేష్, మోహన్‌లాల్, కురుమూర్తి తదితరులు ఉన్నారు.

ఉపాధి కూలీలకు కూలి పెంచాలి

బిజినేపల్లి: గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పని చేసే కూలీల కూలి రూ. 300 నుంచి రూ. 400 ల వరకు పెంచాలని బహుజన రిపబ్లికన్ సోషలిస్టు పార్టీ నాగర్‌కర్నూల్ పార్లమెంట్ ఇన్‌చార్జ్ నరేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో రోడ్లపై చెట్లు నాటుతున్న ఉపాధి కూలీలను కలిసి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. జిల్లా ఇన్‌చార్జ్ కల్మూర్ శేఖర్, వాసు, ఓంప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

మిషన్ భగీరథ పైపులైన్ లీకేజీ


వెల్దండ: మండలంలోని పెద్దాపూర్ సమీపంలో హైదరాబాదు–శ్రీశైలం జాతీయ రహదారి పక్కన శనివారం ఉదయం మిషన్ భగీరథ పైపులైన్ లీకేజీ అయ్యింది. గ్రామాల్లో సరఫరా అవుతున్న తాగునీరు పైపులైన్ లీకేజీ కావడంతో నీరు వృథాగా వెళ్తోంది. గమనించిన గ్రామస్తులు సంబంధిత మిషన్ భగీరథ అధికారులకు సమాచారం అందించారు. మిషన్ భగీరథ లైన్ సూపర్‌వైజర్ రామకృష్ణను వివరణ కోరగా పైపులైన్ లీకేజీ కావడంతో నీటి సరఫరా నిలిపివేసి మరమ్మతు చేస్తున్నట్లు తెలిపారు.



పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

బల్మూర్: మండలంలోని గోదల్‌లో సర్వే నంబర్ 152లో రెండు ఎకరాల 32 గుంటల ప్రభుత్వ భూమిలో పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని సీపీఎం మండల కార్యదర్శి శంకర్‌నాయక్ డిమాండ్ చేశారు. శనివారం గ్రామంలో సీపీఎం బృందం పర్యటించింది. ప్రభుత్వ భూమిని సీపీఎం నాయకులు క్షేత్ర పరిశీలన చేశారు. అనంతరం శంకర్‌నాయక్ మాట్లాడుతూ అర్హులైన పేదలను గుర్తించి ఇంటి స్థలంతో పాటు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కొనసాగుతున్న రిలే నిరాహార దీక్ష



పెంట్లవెల్లి: మండల కేంద్రంలో కొన్ని రోజుల నుంచి ఇళ్లస్థలాలు, భూములు పంచాలని కోరుతూ అర్హులైన వారు రిలేనిరాహార దీక్ష చేపట్టారు. శనివారం వారికి సీపీఎం జిల్లా నాయకుడు ఈశ్వర్ మద్దతు తెలిపి మాట్లాడారు. ప్రభుత్వం మొండి వైఖరి వీడి పేదలకు భూములను పంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పేదలకు న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో హనుమంతు, తిమ్మస్వామి, బాలస్వామి, శ్రీనివాసులు, కాదర్‌బీ, లక్ష్మి, వెంకటమ్మ, చిట్టెమ్మ పాల్గొన్నారు.

రైతులకు వ్యవసాయ పరికరాలు పంపిణీ

తెలకపల్లి: మండలంలోని బొప్పెల్లిలో శనవారం జాతీయ వ్యవసాయ పరిశోధన యాజమాన్య సంస్థ నార్మ హైదరాబాద్ ఆధ్వర్యంలో దళిత రైతులకు వ్యవసాయ పరికరాలు అందజేశారు. నూతన వ్యవసాయ పద్ధతులతో దళిత రైతులకు వ్యవసాయానికి సంబంధించిన లాభసాటిగా మార్చుకోవాలనే కృషి విజ్ఞాన కేంద్రం సొసైటి డాక్టర్ నిర్మల, చైర్మన్ బాలకృష్ణ విజేయెందర్ రెడ్డి, లక్ష్మారెడ్డి అన్నారు. రోటవేటర్, ట్రావేలేటర్, పచ్చిగడ్డి మిషన్‌లు, టార్చి లైట్లతో పాటు వివిధ రకాల పనిముట్లను రైతులకు అందజేశారు. ఏఈఓ జ్యోత్స్న, సుమలత, రైతులు బంగారయ్య, సురేష్, తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగులకు వరం జాబ్‌మేళా



కల్వకుర్తి రూరల్: నిరుద్యోగులకు వరం జాబ్‌మేళా అని యువజన కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి రాపోతుల అనిల్ గౌడ్ అన్నారు. ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 25న కల్వకుర్తి పట్టణంలో నిర్వహించే జాబ్‌మేళాకు సంబంధించిన పోస్టర్లను మండలంలోని ఎంగంపల్లి, జిల్లెల్ల, మార్చాలా, కురుమిద్ద, జీడిపల్లి, జీడిపల్లి తండా, వెంకటాపూర్, ఎల్లికట్ట, తోటపల్లి, బెక్కెర తదితర గ్రామాల్లో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 50 కంపెనీలకు చెందిన ప్రతినిధులు జాబ్ మేళాకు వస్తున్నారని 5000 మంది నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంగా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. తిరుపతిరెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, రవి, శ్రీహరి, జంగయ్య గౌడ్, యాదయ్య, ప్రేమ్ కుమార్, సురేష్, మల్లేష్, శంకర్ పాల్గొన్నారు.

కార్యదర్శిని బదిలీ చేయొద్దు

వెల్దండ: మండలంలోని రాయఘపల్లిలో కార్యదర్శిగా పనిచేస్తున్న స్వప్నను బదిలీ చేయొద్దని శనివారం గ్రామస్తులు ఎంపీడీఓ సత్యపాల్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ కొంతమంది స్వార్థం కోసం కార్యదర్శిపై అసత్య ప్రచారం చేస్తున్నారని వివరించారు. కార్యక్రమంలో షంషుదిన్, భీముడు, మల్లేష్, వెంకటయ్య, ఈదన్న, యాదగిరి, శివ,అనిల్ ఉన్నారు.

బీఆర్‌ఎస్‌వీ నాయకుల ముందస్తు అరెస్టు

ఉప్పునుంతల: అసెంబ్లీ ముట్టడికి వెళ్తున్న బీఆర్‌ఎస్‌వీ నాయకులను శనివారం పోలీసులు ముందస్తు అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అనంతరం సొంత పూచీకత్తుపై విడుదల చేసినట్లు ఎస్‌ఐ వెంకట్‌రెడ్డి తెలిపారు. అరెస్టు చేసిన వారిలో ఎల్లయ్యయాదవ్, చిన్నజంగయ్య, అశోక్‌రెడ్డి, బాలకృష్ణ ఉన్నారు.

అక్రమ అరెస్టులు సరికాదు

వెల్దండ: మండల కేంద్రానికి చెందిన బీఆర్‌ఎస్ నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. అక్రమ అరెస్టులు సరికాదని బీఆర్‌ఎస్ యూత్ అధ్యక్షుడు జంగిలి యాదగిరి పేర్కొన్నారు. మాజీ ఉపసర్పంచ్ నిరంజన్, నాయకులు లింగం ముదిరాజ్, శేఖర్, శ్రీనివాసులు, సైదులు, ఉన్నారు.

పోలీసుల అదుపులో బీఆర్‌ఎస్ నాయకులు

చారకొండ: అసెంబ్లీ ముట్టడికి వెళ్తున్న బీఆర్‌ఎస్ నాయకులను ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. రైతు సమన్వయ సమితి మండల మాజీ అధ్యక్షుడు గజ్జె యాదయ్య గౌడ్, బీఆర్‌ఎస్ మండల యూత్ ప్రసిడెంట్ చండీశ్వర్ గౌడ్, నాయకులు యాదగిరి, మాజీ సర్పంచ్ జంగయ్య, రమేష్ గౌడ్, మహేష్ మధు గౌడ్, సత్యం, శివ తదితరులు ఉన్నారు.

కొల్లాపూర్: హామీల అమలు ప్రభుత్వం విఫలం అయ్యిందని బీఆర్‌ఎస్ నాయకులు దారా శేఖర్ అన్నారు. అసెంబ్లీ ముట్టడికి వెళ్లన్న బీఆర్‌ఎస్ నాయకులను పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు. కలర్‌మహేష్ తదితరులు ఉన్నారు.